ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609, Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

FRIDAY 1ST AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 126 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 1 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 126 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై



# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
### ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
### బిఆఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ,జూలై31:
తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.
కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్ని

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

### ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



**హైదరాబాద్,జూలె 31:**
తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

### కేంద్రంపై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,జూలై31: భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

## సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

### సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన
### క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




వనపర్తి,జూలై31 సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగుతోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



హైదరాబాద్,జూలై31: ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు.

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా


### విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
### ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు



## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

### కేంద్రానికి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ,జూలై31: ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ’భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు- ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారీఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది.



# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది.

అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది

ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్‌ఎస్ నేతలు స్వాగతించాలి.

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై,జూలై31: తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే

నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు-డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు. అయితే, పార్టీలో ఏర్పడిన అంతర్గత కలహాలతో బహిష్కరణకు గురైన ఆయన.. సొంతంగా తన వర్గాన్ని విస్తరించుకున్నారు. తాజాగా ఎన్డీయే నుంచి కూడా బయటకు రావడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్‌ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా

కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా



కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

## యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

న్యూఢిల్లీ,జూలై31: యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.




## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు-ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూదిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు- పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు- తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటు-న్నాయని వ్యాఖ్యానించారు.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు

రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ- చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

హైదరాబాద్,జూలై31: సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు.

షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థ్యం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బాలుడు మెడ పై కత్తితో దాడి.

**గాయపరచి పరారైన గుర్తు తెలియని వ్యక్తులు**
**ఏరియా హాస్పిటల్ కి తరలింపు**
**ఉలిక్కి పడుతున్న గ్రామస్తులు**
**విచారణ చేపడుతున్న పోలీసులు**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :-**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం ఎస్సీ కాలనీకి చెందిన పందుల ఉపేందర్ - శిరీష దంపతుల పెద్ద కుమారుడు మనీష్ కుమార్ (6) అనే బాలుడు పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది.దీంతో బాలుడు లేచి కేకలు వేయడంతో తల్లిదండ్రులు మేల్కొనే సరికి అగంతకులు పారిపోయారు.తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానిక వైద్యుని వద్దకు తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేసిన అనంతరం బాలుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళితే బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం పందుల మనీష్ కుమార్ నారాయణపురం యుపిఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు.తన తండ్రి ఉపేందర్ రోజువారి వృత్తిరీత్యా డ్రైవర్ గా పని చేయుటకు జాతీయ రహదారి నిర్మాణం పనులకు వెళ్లడం జరిగిందని,ముగ్గురు సంతానం చిన్న కుమారుడు నిహాల్ గత ఎనిమిది నెలల క్రితం ఇంటి ఆవరణలో నీటి సంపులో పడి మృతి చెందడం జరిగిందని, ఉండబడిన రేకుల ఇంటికి రెండు దర్వాజలు రోడ్డుకు ఉంటాయి. ఒక దర్వాజకి వెలుపల గొళ్ళెం ఉంది. మరో దానికి గొల్లెం లేదని, గొల్లం లేని మెయిన్ డోర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో తెల్లవారితే (గురువారం) గాయాల పాలైన మనీష్ కుమార్ తో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు మోక్షిత్ కుమార్, నానమ్మ మంగమ్మ ఒకే దగ్గర నిద్రిస్తుండగా ఒక్కసారిగా మనీష్ కుమార్ మేల్కొని రోధిస్తుండడంతో నానమ్మ తండ్రి చూడడంతో బాలుడు స్కూల్ యూనిఫామ్ లో కత్తికాటుతో రక్తస్రావడంతో ఉండడంతో వెంటనే గ్రామంలోని స్థానిక వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అతను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలిపారని , మాకు ఎలాంటి పగలు ప్రతీకారాలు లేవని కావాలని బాలుడిపై దుండగులు దాడి చేశారని పేర్కొన్నారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ట్రైనీ ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిర్మాణం పూర్తయినబ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలి



### సేవాలాల్ సేన సభ్యుల డిమాండ్

జనగామ జిల్లా/ రఘునాదపల్లి /( అక్షరం న్యూస్) జూలై 31: మండలంలోని మేకలగట్టు గ్రామ సమీపంలో నర్మెటకు వెళ్లే రహదారిపై నిర్మాణం పూర్తయిన బ్రిడ్జిని వెంటనే ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకరావాలని సేవాలాల్ సేన సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన సభ్యులు బ్రిడ్జి సమీపంలో గురువారం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభించక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటికీ ఆ ర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రారంభానికి నోచుకోలేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి ప్రారంభానికి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యకమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరవాత్ రమేష్, భూక్య కుమార్, శేఖర్, గుగులోతు శ్రీకాంత్, ప్రవీణ్, గణేష్, రవి, వినోద్, శివలాల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# మల్లేష్ ది ముమ్మాటికి కుల దురహంకార హత్యే


**హంతకులపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి**
**మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి**
**కులాంతర వివాహాలకు ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్, జులై 31:**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిసాన్రావుపేటకు చెందిన సల్లూరి మల్లేష్ ది ముమ్మాటికి కుల దురహంకార హత్యేనని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, టిపి జేఏసీ రాష్ట్ర నాయకులు పోన్నం రాయమల్లు, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ లు ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో వెల్గటూరు మండలం కిషన్రావు పేటలో జులై 17 న హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబ పరామర్శకు వెళ్లారు. ఈ ఘటనపై స్థానికుల ద్వారా ఆరాతీశారు. మృతుడు సల్లూరి మల్లేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాల అండగా ఉంటామని భరోసానింపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, మంథని మధుకర్, నల్గొండ ప్రణయ్ , మొన్న బంటి ఇప్పుడు సల్లూరి మల్లేష్ కవికులదురహంకార హత్యలని వారు పేర్కొన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేటగ్రామంలో నేతకాని దళిత కుటుంబానికి చెందిన సల్లూరి మల్లేష్ (వయసు 26) అనే యువకుడుప్రేమించిన యువతిని కలవడానికి వచ్చిన సందర్భంలో, ఆ యువతికి చెందిన తండ్రి, బాబాయిలుకత్తులతో దాడి చేసి మల్లేషన్ను హత్య చేయడం హేయమైన చర్య అని అన్నారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదేఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని ఖరారు చేశారు. మనసుల్లో సమానత్వం రావాలంటే కులాంతర మతాంతర వివాహాలు చేసుకోవాలని రాజ్యాంగం చెబుతుంటే 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కులమంటూ, మతమంటూ ప్రతిరోజు హత్యలు అత్యాచారాలు , మానభంగాలు పరువుహత్యలు జరుగుతూ ఉండడం బాధాకరమన్నారు. సల్లూరి మల్లేష్ కేసును పోలీసులు, అధికార రాజకీయ పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మృతుడు మల్లేష్ పై లేనిపోని ఆబాండాలతో రౌడీ శీటర్ ఓపెన్ చేయడం దారుణం అన్నారు. ప్రస్తుత డీఎస్పీని మల్లేష్ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని వెంటనే డి.ఎస్.పి మార్చి అతని స్థానంలో ఎస్పీ ర్యాంకులో ఉన్న అధికారితో న్యాయ విచారణ చేపట్టాలన్నారు. మల్లేష్ హత్యలో నలుగురు పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని, మల్లేష్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లోఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగంకలిగించకూడదని అన్నారు. ప్రజాస్వామిక భావజాలంకలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలనిపిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన"కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలన్నారు. ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల మల్లేష్ కుటుంబానికి ప్రజా సంఘాలు అండగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, దూట రాజు, బండారి శివశంకర్ గూడూరు లవన్ కుమార్, నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు గోగు దేవేందర్ తాళ్లపెల్లి సత్తన్న, వెంకటేష్, సిద్ధార్థ, సత్యనారాయణ, లక్ష్మణ్, దర్శనాల విజయ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన పాదయాత్ర కన్వీనర్ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్

**కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ మరియు టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రెండవ రోజు పాదయాత్ర శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లా లో జరిగే యాత్రలో భాగంగా విద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ దామోదర రాజనర్సింహను గురువారం ఉదయం సంగారెడ్డిలో వారి నివాసంలో లిపాదయాత్ర కన్వీనర్ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కలుసుకున్నారు. పాదయాత్ర గురించి చర్చించారు.

## ఈనెల 2న పెద్దపల్లిలో కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి పౌర సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**
రాష్ట్ర కార్మిక మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకి వస్తున్న వివేక్ వెంకటస్వామిని ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తున్నామని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బు మల్ల చందర్ ప్రధాన కార్యదర్శి రాచకొండ కోటేశ్వర్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ఐఎన్టిసి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులంతా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వివేక్ వెంకటస్వామి సత్కార కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# గొడవ వద్దని మధ్యవర్తిత్వానికి వెళ్తే.. అతన్ని హత్య చేసిన దుండగుడు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వంద రూపాయల తర్వాత ఇస్తాడు అని నచ్చచెప్పి మందలించినందుకు అవమానంగా భావించిన ఒక నిందితుడు మధ్యవర్తిని హత్య చేసిన సంఘటన ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లో బుధవారం అర్ధరాత్రి జరిగింది. జ్యోతి నగర్ పర్మనెంట్ టౌన్షిప్ లో ఫీల్డ్ హాస్టల్ నిర్మాణంలో గత ఐదు నెలలుగా పని చేస్తున్న మహారాష్ట్రకు చెందిన నలుగురు ఒక రూమ్ లో ఉంటున్నారు. నలుగురు కలిసి వంట చేసుకుని తింటూ అక్కడే నిర్మాణంలో పనులు చేస్తున్నారు. అయితే మనోజ్ దివాకర్ అనే కార్మికుడు తన తోటి కార్మికుడైన నీలకంఠకు 300 రూపాయలు అప్పు ఇచ్చాడు. తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని బుధవారం రాత్రి గొడవ చేయడంతో రెండు వందల రూపాయలు తిరిగి ఇచ్చాడు. మరో వంద రూపాయలు ఇవ్వాలని తాగిన మత్తులో గొడవ పడుతుండగా అక్కడే ఉన్న వినోద్ బాలాజీ(44) ఇద్దరికీ సర్ది చెప్పి గొడవ ఆపేశాడు. ఈ క్రమంలో మనోజ్ దివాకర్ ను కాస్త మందలించడంతో మనసులో పెట్టుకున్న మనోజ్ దివాకర్( 23) అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో బలమైన ఇనుప రాడుతో వినోద్ బాలాజీ తలపై కొట్టడంతో అతను అక్కడికక్కడే మరణించాడు అని ఎన్ టి పి సి పోలీసులు తెలిపారు. ఉదయం వంట చేసే వినోద్ బాలాజీ ఎంతకు నిద్రలేవకపోవడంతో, తలపై గాయంతో ఉన్న బాలాజీని మిగతా కార్మికులు గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ సందర్శించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు మా వినోద్ భార్య ప్రతిభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మృతుడు వినోద్ కు కొడుకు బిడ్డ భార్య ఉన్నారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది ఎన్టిపిసి టౌన్షిప్ లో కలకలం రేపింది.



# పోలీస్ స్టేషన్ లో అన్ని విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్త్

**పెద్దపల్లి ప్రతినిధి జులై 31 అక్షరం న్యూస్**
పెద్దపల్లి డీసీపీ కార్యాలయం లో రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి లోని డీసీపీ, ఏసీపీ, ఎస్ హెచ్ ఓ మరియు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది తో సమావేశం నిమిత్తం ఈరోజు పెద్దపల్లి డీసీపీ కార్యాలయం చేరుకున్న గౌరవ శ్రీ అబిలాష్ బిస్త్, %=దీఎ==%, డైరెక్టర్, హైదరాబాద్, తెలంగాణ గారిని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ గారు మర్యాదపూర్వకంగా మొక్కను అందచేసి స్వాగతం పలకగా అనంతరం ఏ ఆర్ సాయిదా దళ సిబ్బంది గౌరవ వందనం అందించడం జరిగింది.అనంతరం మేడమ్ డీసీపీ/ఏసీపీ/ఎస్ ఎచ్ ఓ మరియు మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీ లు , పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి, పని చేయు ప్రదేశం లో సమస్యలు, కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మహిళా సిబ్బంది, మెన్ తో సమానం గా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ క్లోట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, నైట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీ లతో పాటు బయట డ్యూటీ లు చేయడానికి ధైర్యం గా సిద్ధం గా ఉన్నాడాలన్నారు. పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలి, మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.
ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# రాష్ట్రపతి భవన్ ని సందర్శించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

**పెద్దపల్లి టౌన్ జులై 31 అక్షరం న్యూస్**

ఎద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు హైదరాబాద్ లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గైడ్‌ల సహాయంతో వారికి ప్రాంగణంలోని ప్రధాన హాల్స్, సమావేశ మందిరాలు మరియు రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కలుగజేయబడింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్శన విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభూతిని కలిగించిందని తెలిపారు. విద్యార్థుల్లో జాతీయతాభావన, చరిత్ర పట్ల గౌరవం, ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రయాణాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు, రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘనంగా సన్మానం

**ఓదెల/ పెద్దపల్లి జులై31(అక్షరం న్యూస్)**

మండల సమైక్య సంఘంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పని చేస్తున్న లతా మంగేశ్వరి బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఏపీఎంగా బదిలీ అయ్యారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మొండి లతా మంగేష్వర్ణి మల్లికార్జున మండల సమైక్య సంఘం భవనంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు శాలువాలు కప్పి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఏ పి ఎం లతా మంగేశ్వరి మాట్లాడుతూ ఓదెల మండలంలోని ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే ఇక్కడ మీ అందరితో పని చేస్తూ ఒక కుటుంబాన్ని వదిలి వెళుతున్నట్టు అనిపిస్తుందని మీరు చూపించిన ప్రేమ అనురాగాలను నేనెప్పుడూ మర్చిపోనని ప్రతి విషయంలో నా వెన్నంటి ఉండి నాకు సహకరించిన ప్రతి ఒక్కరు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా నాకు మీ అందరికీ తో ఉన్న అనుబంధానికి ప్రత్యేక కృతజ్ఞతలని ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండి మండల సమైక్య సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో నాకు సహకరించిన మీ అందరిని ఎప్పుడూ మర్చిపోను అని నాకు ఈ మండలం పెద్ద కుటుంబాన్ని ఇచ్చిందని ఆ విషయాన్ని నేను ఏ రోజు కూడా మర్చిపోను అని అన్నారు నేను ఎక్కడ ఉన్నా మీరు సంతోషంగా ఉండాలని సంఘాలు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసుకుంటూ ముందుకు



సాగాలని నా ప్రత్యేక ఆకాశాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర రాము సిసిలు మారిన శ్రీనివాస్ మల్లయ్య కొమురయ్య విజయ రాజకుమారి శ్రీనిధి మేనేజర్ ప్రభాకర్ పవన్ భవాని రమేష్ రాము మండల సమైక్య పాలకవర్గ సభ్యులు పాలిటి స్వప్న రెడ్డి అనూష అనూష మరియు వివో అధ్యక్షురాలు వివోఏలు పాల్గొన్నారు2

# ప్రణాళిక బద్ధంగా ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

**ఓదెల ఆలయానికి కొత్త పాలకవర్గాన్ని నియమించిన ప్రభుత్వం**

**నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**ఓదెల/ పెద్దపల్లి జూలై31(అక్షరం న్యూస్ )**

ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభినందించారు ప్రణాళిక బద్ధంగా వదల మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అన్నారుతెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ని మరియు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన తదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భవంతో



పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు పాటుపడాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**8 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థినిలకు సైకిల్స్ పంపిణీ**
**5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు**
**కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జూలై 31 (అక్షరం న్యూస్)**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు ఉన్నా విద్యార్థులను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి జూనియర్ కళాశాలను ఈ సంవత్సరంలోనే ప్రారంభిస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 10వ తరగతి చదివే ఆడ పిల్లలకు గత సంవత్సరం సైకిళ్ళను పంపిణీ చేశామని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి వచ్చిన విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 8 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు సైకిల్స్ అందిస్తానని అన్నారు.

విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో 470 కోట్ల రూపాయలను విద్యా రంగంలో పాలేరు నియోజకవర్గానికి మంజూరు చేశామని అన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, 208 కోట్లతో జేఎన్.టియూ. ఇంజనీరింగ్ కాలేజీ, 46 కోట్లతో ఐటిఐ కళాశాల, 5.5 కోట్ల జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెం హాస్టల్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఫోర్త్ సీటీ లో పిల్లలకు నైపుణ్యం నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్న పేద పిల్లలను మణి రత్నాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. పాఠశాలలో 3 కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ లను నియమించేందుకు 3 లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాఠశాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తుందని, ఇందులో భాగంగా జూనియర్ కళాశాలను 5 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారని, డిసెంబర్ చివరి నాటికి పాఠశాల ఎదురుగా జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తామని అన్నారు. ప్రస్తుత స్కూల్ లో 177 మంది విద్యార్థులు 10వ తరగతీ చదువుతున్నారని, ఇక్కడ జూనియర్ కళాశాల రావడం చాలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చేందుకు ఆడపిల్లలకు దోహదపడేలా మంత్రి ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని అన్నారు.

చదువు మించిన ఆస్తి మరోకటి లేదని, చదువు ఉంటే జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. పీఎం శ్రీ క్రింద ఈ పాఠశాలను ఎంపిక చేసి ల్యాబ్, ఏఐ టూల్స్







ద్వారా విద్యా బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పించామని, పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువు కోవాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సైకిళ్లను అందజేసి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ స్కూల్ ఆవరణలో సైకిల్ నడిపి పిల్లల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ బస్ లను తప్పనిసరిగా కండిషన్ లో ఉంచాలి -ఎస్సై దికొండ రమేష్




**ఓదెల/ పెద్దపల్లి జులై31(అక్షరం న్యూస్)**

లినిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు : పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్లి అన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ గురువారం స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ...పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దు అని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఎఫ్.టిఎల్. బఫర్ జోన్ లలో అనుమతులు ఇవ్వరాదు**
**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జూలై 31 (అక్షరం న్యూస్)**

పారదర్శకంగా నిబంధనలకు లోబడి లేఔట్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను గూగుల్ ఎర్త్ వినియోగిస్తూ కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులు మంజూరు చేసే సమయంలో నియమ, నిబంధనలు క్షేత్ర స్థాయిలో అనుసరించేలా చూడాలని అన్నారు. నిబంధనల మేరకు ఓపెన్ స్పెస్ తప్పని సరిగా లేఔట్ ఏరియాలో ఉండాలని, లేఔట్ లో గ్రీనరీ చెట్ల పెంపకానికి కేటాయింపులు జరగాలని అన్నారు. లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల లోని నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

లేఔట్ లకు డ్రాఫ్ట్ అనుమతులు జారీ చేసిన తర్వాత విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్ డిమాండ్ నోటీస్ అందించాలని, వారం రోజుల వ్యవధిలోగా చెల్లింపులు పూర్తి చేయాలని లేని పక్షంలో డ్రాఫ్ట్ అనుమతులు ఉప సంహరించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ డెవలపర్లు విద్యుత్ స్తంభాల తరలింపుకై చెల్లింపులు చేసిన వారం రోజుల వ్యవధిలోగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని, దీనిపై ప్రత్యేకంగా ఎన్.పిడిసిఎల్ ఎస్ఈ కు లేఖ రాయాలని అన్నారు. విద్యుత్ స్తంభాల తరలింపు ఆలస్యం కావడం వల్ల లేఔట్ తుది అనుమతులు జారీ పెండింగ్ లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. డిఎల్.సి కమిటీ లో ఉన్న ఎస్.ఈ. స్థాయి అధికారులు స్వయంగా ధృవీకరించిన డాక్యుమెంట్స్ మాత్రమే సమావేశానికి తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి డిఎల్.సి. సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఈఈ. మహేష్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉంది..?

**ఖమ్మం జూలై 31 (అక్షరం న్యూస్)**

తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల్లో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి ఎలా ఉందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం మూడు అంశాలపై ప్రశ్నించారు. జాతీయ రహదారులతో పాటు ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై ) కనెక్షన్లు, సూక్ష్మ మరియు మధ్యస్థ పరిశ్రమల మూసివేతకు కారణాలపై ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం, సహజ వాయువుల శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరండ్లజే లు వేరువేరుగా లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చారు. జాతీయ రహదారులకు సంబంధించి సంబంధిత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ భారత్ మాల పరియోజనలో భాగంగా 2017లో దేశవ్యాప్తంగా 34,800 కి. మీ. జాతీయ రహదారుల నిర్మాణాన్ని రూ. 5.35 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో 20,070 కి. మీ ఇప్పటికే నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1,719 కి. మీ. మేరా నిర్మాణాలకు గాను.. 874 కి. మీ. పూర్తయినట్లు చెప్పారు. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్నిచోట్లా సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు.

ప్రధానమంత్రి ఉజ్వల యోజన ( పీఎంయువై) పురోగతిపై కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి.. సమాధానమిస్తూ.. పేద వయోజన మహిళలకు డిపాజిట్ రహిత ఎల్ పీ జీ కనెక్షన్లను అందించే లక్ష్యంతో 2016 లో ప్రారంభించామని, 8 కోట్ల కనెక్షన్ల లక్ష్యాన్ని సెప్టెంబర్ లో సాధించామని తెలిపారు. మిగిలిన అర్హులైన పేదల కోసం.. 2021లో చేపట్టిన ఉజ్వల 2.0 ద్వారా 2022 డిసెంబర్ లో 1.60 కోట్ల కనెక్షన్ లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు

## పదవీ విరమణ ఏఎస్సై బీల్యాను ఘనంగా సత్కరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 31 జూలై / అక్షరం న్యూస్:**
పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఏఎస్సై వాంకుడోత్ బీల్యా అడిషనల్ ఎస్పీ నరేందర్ ఓఎస్డి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. 36 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సై బీల్యా పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఏఎస్సై ను ఓఎస్డి శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో ఆయన అనుభవాలను ఓఎస్డి పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఏఎస్సై బీల్యా గారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఆర్ఐ ఆపరేషన్స్ రవి మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు ఏసోబు,సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందే ఉద్యోగికి ప్రయోజనాలు చివరి రోజు ఇవ్వడానికి ప్రయత్నాలు ..

### అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పదవీ విరమణ ప్రయోజనాలను ఉద్యోగి ఆఖరి పని దినం రోజే అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన ఆవునూరి మల్లయ్య , రేణి కుంట్ల పోచయ్య , కుమ్మరి రాయ పోషమ్మ లకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శాలువా కప్పి , పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు . ఈ సంధర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఇ ఎల్ ప్రయోజనం ప్రొసీడింగ్స్ ఈ రోజే వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు పదవీ విరమణ పొందేవారికి అదే రోజు గ్రాట్యుటీతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా అందజేస్తామని అన్నారు. సుదీర్ఘ కాలం నిర్వహించిన విధులకు ఒక్క సారిగా దూరం కావడం బాధగా ఉన్నప్పటికీ సర్దుకొని ఇతర వ్యాపకాల్లో నిమగ్నం కావాలని అన్నారు. ఇంతకాలం కుటుంబం కోసం శ్రమించిన వారిని కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ సి పి శ్రీహరి , డి ఇ జమీల్ , ఎ ఇ మీర్ , ఆర్ ఓ, ఆంజనేయులు , అకౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మునిసిపల్ సిబ్బంది శ్రీ పాల్ , సాగర్ , శంకర్ స్వామి , శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురినీ కార్యాలయానికి చెందిన వేర్వేరు కార్లలో సగౌరవంగా ఇంటికి సాగనంపుతూ కార్యాలయ సిబ్బంది ఘన%శీ%గా వీడ్కోలు పలికారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి - కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 31 జూలై /అక్షరం న్యూస్ :**
లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది మరియు లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు మరియు ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు.

### ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి.

### సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /31 జూలై / అక్షరం న్యూస్ :**
సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ మరియు పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు.జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు.

గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు.సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు.జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.










# పేద పిల్లలు చదువులో వెనుకబడకూడదు

### వారిని మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం 18 నెలల్లోనే 470 కోట్ల రూపాయలు కేటాయింపు.**

**నా నియోజకవర్గంలో ఎన్నికల్లో నేను ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడం నాకు గర్వంగా ఉంది.**







**ఖమ్మం జిల్లా/ 31 జూలై/ అక్షరం న్యూస్:**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వాటిలో భాగంగా కూసుమంచి పాత జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ భవనాన్ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసి ఈ ఏడాదిలోనే విద్యార్థులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 76 మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది.పేద పిల్లలకు ప్రయాణ సౌకర్యం లేక చదువులో వెనుకబడకూడదు. గతేడాది 8, 9, 10వ తరగతుల విద్యార్థినిలు అందరికీ సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో చేరుతున్న విద్యార్థినిలకు కూడా సైకిళ్లు అందిస్తాం.ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశాను. పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ పథకాలను కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో కూడా పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే నేను కూడా వ్యక్తిగతంగా సాయం అందించేందుకు పేద విద్యార్థులకు అండగా ఉంటాను. స్కూల్ అభివృద్ధి కోసం అవసరమైతే స్వయంగా నిధులు సమకూరుస్తాను. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదివేలా నా వంతు కృషి చేస్తాను. గత ప్రభుత్వ పరిపాలన వల్లే రాష్ట్రానికి ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకుని, ప్రతి విద్యార్థిని సమాజంలో ఒక ఆభరణంగా తీర్చిదిద్దే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది.ఏటీసి(ఐటీఐ), స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి కొత్త శకాన్ని తీసుకువస్తాయి.ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ లో సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల నిర్మాణాల కోసం స్థలం పరిశీలించడం జరిగింది. నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారుల ద్వారా తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది.

# సింగరేణి ఓసిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి




**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీకేఎస్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్**

**సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**పెనగడప సీఐటీయూ గ్రామ మహాసభ లో నూతన కమిటి ఎన్నిక.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 31 జూలై /అక్షరం న్యూస్ :**
సింగరేణి ఓసీలో త్వరలోనే ప్రారంభం కానున్న ఓబీ పనులలో స్థానికులకే మొదటి ప్రార్ధన ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు .సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సి ఎస్ ఆర్ పాలసీ కింద నిబంధనల ప్రకారం కంపెనీ చట్టం ప్రకారం 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చే విధంగా అవకాశాలున్నప్పటికీ మధ్య దళారులతో సౌదా కంపెనీ వారు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సౌదా కంపెనీని డిమాండ్ చేశారు. ఓసి పనుల్లో శ్రమకు తగ్గ ఫలితం ఇచ్చే విధంగా వేతనాలు పెంచి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పనులు జరుగుతున్న క్రమంలో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు స్థానికంగా ఉన్న ఇల్లు పగుళ్లు వచ్చి ఇంట్లో నివాసం ఉంటున్న ప్రజలపై పెచ్చులు పడి ప్రమాదం వాటిల్లుతున్నాయన్నారు. వాటన్నిటికీ మరమ్మత్తులు చేపించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి అట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలని మధు డిమాండ్ చేశారు . స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో అవకతవకలు జరిగితే చూస్తూ ఊరుకోమని స్థానిక యువకుల్ని ఏకం చేసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ సిఐటి నాయకులు ప్రమోద్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాపుల ముందు చెత్త పడేసిన వారికి జరిమానా విధించిన నగరపాలక అధికారులు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆరు బయట చెత్త పడవేసిన దుకాణదారులకు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు జరిమానా విధించారు. గురువారం ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఊడ్చి వెళ్ళిన తరువాత చెత్త బయట పడవేయడం గుర్తించి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ఆరుగురు షాపు యజమానులకు ఒక్కొక్కరికీ రూ 500/- చొప్పున జరిమానా విధించామని సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం తెలిపారు. చెత్త ను బయట పడవేయకుండా తడి చెత్త పొడి చెత్త గా వేరు చేసి వేర్వేరు డబ్బాలలో వేసి మున్సిపల్ వాహనాలకు అందించి సహకరించాలని ఆయన కోరారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పవర్ హౌజ్ కాలనీలో పిచ్చి చెట్లు , పొదలు తొలగించారు. రఘుపతి రావు నగర్ లో వాల్ పెయి%శీ%టింగ్స్ వేశారు. గాంధీ నగర్ లో శిథిలా వస్థలో ఉన్న కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం ఆద్వర్యంలో తొలగించారు . మరికొన్నిటికీ ఖాళీ చేయాలని హెచ్చరిక నోటీసులు అంటించారు . రెవెన్యూ విభాగం ఆద్వర్యంలో నూతన%శీ%గా నిర్మించిన ఇళ్లను గుర్తించి కొలతలు నమోదు చేసుకున్నారు. వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో టి పి ఓ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , జవాన్లు సుగుణాకర్ , యూసఫ్ , ఆడెపు శ్రీనివాస్ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్డ మండల పార్టీ అధ్యక్షుని సన్మానించిన మాజీ సర్పంచ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 31 అక్షరం న్యూస్:**

కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమింపబడిన స్ స్ అన్వర్ ని గురువారం కమాన్పూర్ లోని తన స్వగృహంలో నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్పూర్ మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, బుధవారం పేట మాజీ సర్పంచ్ దేవనూరి రజిత శ్రీనివాస్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్ /కేసముద్రం/జూలై 31/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న మహబూబాబాద్ శాసన సభ్యులు డా భూక్యా మురళీ నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నారన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,గ్రామ నాయకులు,యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఒకటవ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు ఎస్సీ విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

**ఆగస్టు -8 లోపు కలెక్టరేట్ లోని షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై- 31 అక్షరం న్యూస్**

2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఆగస్టు 08 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టడ్ చేసిన ఆగస్టు 8 సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆగస్టు 10 న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సచ్దేవా పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ఎన్నికలు - ఘనంగా ప్రమాణ స్వీకారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ టౌన్షిప్ పరిధిలోని సచ్దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో విద్యార్థుల క్యాబినెట్ ఎన్నికలు బుధవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ఎన్నికల సందర్భంగా విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆయా గ్రూపులకు గంగా, కృష్ణ, గోదావరి, తుంగభద్ర అనే నదుల పేర్లు ఇవ్వడం విశేషం. ఈ గ్రూపుల మధ్య విద్యార్థులు పోటీ చేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు జ్యోతి ఫంక్షన్ హాల్ (ఎన్టీపీసీ టౌన్షిప్) లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచ్దేవా పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన చందు



ప్రమాణ స్వీకారం చేయించి, విద్యార్థులకు బాధ్యతా బోధను గుర్తు చేశారు.వారు మాట్లాడుతూ,విద్యార్థి నాయకత్వం అనేది శ్రద్ధ, చిత్తశుద్ధితో కూడిన సేవ. నేడు ప్రమాణం చేసిన మీరు రేపటి మార్గదర్శులు కావాలి," అని పేర్కొన్నారు. జ్యోతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (శిక్షణ %ఙ% పరిశోధన) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఈ ఎన్నికలు నిజమైన ప్రజాస్వామ్య పాఠాలు నేర్పుతాయి. ఇవి భవిష్యత్తులో నాయకులుగా ఎదగటానికి బలమైన పునాది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి డీజీఎం ప్రవీణ్ కే చౌదరి రవి సభావాత్ కె వి ఎం కే శ్రీనివాస్ ప్రసంగించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 31 అక్షరం న్యూస్:**

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమాధికారితో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్రమాలపై గురువారం జి.యం. కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణాచర్యలు, గైర్హాజరు ఉద్యోగుల వివరాలు మొదలగు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. తదుపరి జి.యం. మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగినచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో జాప్యం కాకుండా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న వైద్యసేవల పథకానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల సంక్షేమాధికారులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గ్రాట్యుటీ, సి.ఎం.పి.ఎఫ్. నామినేషన్ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఉద్యోగుల సర్వీసు విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు.ఈ సమావేశంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పి.యం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

**గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంది**



**మహబూబాబాద్/కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ,గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు.గిరిజనుల తో కలిసి గోధుమ బట్టలు నెత్తిన పెట్టుకున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ .ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.పూలను, ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి,సంప్రదాయాలకు చిహ్నంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తండావాసులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా గుడి అభివృద్ధి అయ్యేనా గుడి చుట్టూ ఉన్న భూములు గుడికి దక్కేన?

**ఓదెల/ పెద్దపల్లి జులై 31(అక్షరం న్యూస్)**

ఇన్ని రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఆలయానికి పాలకవర్గం ట్రస్టును ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అందుకు సంబంధించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది 13 మంది సభ్యులతో ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లతో నియామక ఉత్తర్వులు ఇచ్చారు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంగా కొమురయ్య కొలనూర్. కోదాటి మనోహర్ రావు చానకొండ. గ్రామం. జిలుక రవీందర్ రూప్ నారాయణపేట గ్రామం. కట్కూరి సమ్మిరెడ్డి జీలకుంట గ్రామం. కొండ శ్రీనివాస్ గౌడ్ కాల్వ శ్రీరాంపూర్ మండల్ పెగడపల్లి గ్రామం తాళ్లపల్లి శ్రీనివాస్ కనగర్తి గ్రామం .నాగపురి రవి గౌడ్ ఓదెల గ్రామం. చీకట్ల మొండయ్య ఓదెల గ్రామం. తీర్థాల రాజారామ్ ఓదెల గ్రామం. వీర వేణి రవి ముదిరాజ్ నాంసానిపల్లి గ్రామం . ఉప్పుల శ్రావణ్ కుమార్ కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామం . గంట రమేష్ హరిపురం గ్రామం . సామల యమున సుల్తానాబాద్ గ్రామం ను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించారు ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా చీకట్ల మొండయ్య ను లాంచనమే కానుంది త్వరలోనే ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిసింది ముఖ్యంగా నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులకు సమస్యల మాలగా తయారైంది ముఖ్యంగా అన్ని విమర్శలకు దీటుగా ఎదుర్కొని ఆలయం అభివృద్ధి అయ్యేనా ! ఆలయం చుట్టూ ఉన్న భూములు ఆలయానికి దక్కేనా! అనే దానిపై పలువురులో సందేహం వెలువడుతుంది ముఖ్యంగా ఆలయం చుట్టూ ఉన్న ఆలయం భూములు ఆలయానికి దక్కే విధంగా చర్యలు తీసుకుంటారా! గతంలో ఆలయానికి చెందిన భూములు కొందరు వ్యక్తులు అక్రమంగా అమ్ముకుంటున్నారని గతంలో పెద్ద వివాదం చెలరేగింది దానికి కొందరు మీడియాలో సవాల్ కూడా విసురుకున్న సంగతి తెలిసిందే అమ్మిన భూమి పై ఇప్పటికీ కూడా సమస్య అలాగే ఉందని కొందరి వాదన దీనిపై గతంలో అధికారం రాకముందు చాలామంది వినతి పత్రాలు కూడా ఇచ్చారని ఆలయ భూములను కాపాడుతామని చెప్పడం కూడా జరిగిందని ఈ తరుణంలో ఇప్పుడు వాటిపై చర్యలు తీసుకుంటారా మళ్లీ భూమిని తీసుకొని గుడికి స్వాధీనం చేస్తారా సందేహాలు ప్రజల్లో కలుగుతున్నాయి ఇకపోతే ఆలయానికి ప్రధాన సమస్యలు

1 భక్తులకు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేక గాదులు

2 మహిళా భక్తులకు ప్రత్యేక స్నాన ఘట్టాలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు

3 భక్తులకు ఆలయం చుట్టుపక్కల సామూహిక మరుగుదొడ్లు

4 భక్తులకు ఎలాంటి వర్షం వచ్చిన ఉండడానికి ప్రత్యేక షెడ్లు ఏర్పాటు

5 ముఖ్యంగా భక్తులకు వాహన స్థలాలు లేక రోడ్డుపైనే నిలపడంతో అనేక అవస్థలు పడుతున్న భక్తులు వాటికోసం సపరేటు పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయడం

6 కొంతమంది దుకాణం దారులు టెండర్ డబ్బులు గుడికి ఇవ్వడం లేదని కొన్ని విమర్శలు ఉన్నాయి. వాటిపైచర్యలు తీసుకుంటారా!

7 ఆలయం చుట్టూ ఉన్న భూములు ఆలయానికి సరిపడే విధంగా కొనుగోలు చేసి అభివృద్ధి చేయాలని ముఖ్యంగా భక్తులకు ఒక బస్టాండు నిర్మాణం చేయాలని అదేవిధంగా కోనేరు చుట్టూ సలారు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆలయం ఎదుట ప్రధాన మండపం గజ స్థంభం ఉన్న స్థలంలో పై కప్పు పెచ్చులు ఊడిపోయి పడుతున్నాయని దాన్ని వెంటనే ఆధునికరణ చేయాలని అదేవిధంగా భక్తులు ఆలయానికి నిత్యం వస్తున్నారు కనుక ఒక బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నిత్య కళ్యాణం పచ్చ తోరణం లెక్క ఆలయాన్ని భక్తులతో కలకలలాడే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు అదేవిధంగా ప్రధాన ఆలయం చుట్టుపక్కల ఉన్న పాత పర్ణశాలలు భవనాలు తొలగించి నూతనంగా గుడి చుట్టూ సలారు నిర్మాణం చేయాలి ఇవన్నీ జరిగే నా లేక గత పాలకవర్గం ఎన్నో ఆశలతో వచ్చిన కూడా మామ అనిపించుకొని వెళ్లారూ తప్ప ఎలాంటి పురోగతి లేదని ఈ ఆలయం పురాతన కాలం నుండి అనేక భూములు కలిగిన మాన్యాలు కలిగిన ఆలయం ఇప్పటివరకు దాదాపు



సంవత్సరానికి ఆదాయం రెండు కోట్ల దగ్గర పైచిలుకు వస్తున్న ఆదాయం దీనిలో పనిచేస్తున్న ఉద్యోగులు 20 మంది సభ్యులు మరి ఎందుకు అభివృద్ధి చెందడం లేదు దీనికి గల కారణాలు ఏమిటి అడపో దడపో కొంతమంది స్వామి వారి మీద ప్రేమతో అభిమానంతో కొందరు భక్తులు ఉండడం కోసం భవనాలు నిర్మాణం చేశారు తప్ప ప్రభుత్వం దీనిపై దృష్టి సాధించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని దీని ఆదాయం భారీగా ఉన్న ప్రభుత్వం దృష్టిలో ఇది ఒక చిన్న దేవాలయం గానే నడుస్తా ఉందని మరి ఈ ప్రభుత్వం లో నూతనంగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు డైరెక్టర్లు కు ఇది ఒక సవాలే అని వినిపిస్తుంది ఈ సవాలను అధిగమించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తారా అభివృద్ధి పేరుతో పక్కనే ఉన్న కుంటలను చెరువులను ఆక్రమించుకొని భూములను అన్యక్రాంతం చేస్తారా అనే సందేహం ప్రజల్లో కలుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారం చేపట్టిన నుండి అలుపెరగకుండా ఆలయం చుట్టూ నలదిక్కుల రహదారులను అనేక కోట్లతో నిర్మాణం జరుగుతా ఉంది మరి ఈ ఆలయంలో అభివృద్ధి జరగాలంటే దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆలయం అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు

# పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపికలు అంద చేసిన డిసిపి

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి : మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్., గారు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు పదవీ విరమణ పొందిన అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గారు 1991 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి ఆర్ ఎస్ఐ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రోహశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఎన్.నరేష్ బాబు ఇన్స్పెక్టర్, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 42 సంవత్సరముల 2 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. జే. సమ్మయ్య ఆర్ఎస్ఐ ఇన్స్పెక్టర్ ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 6 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి



అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి , ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ , ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి , సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి జూలై-31 అక్షరం న్యూస్**

నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో ఉన్న లిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలి చేశారు. పి.హెచ్.సి లో ఉన్న వార్డులు, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్న రేబుల్ (టీబి వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభా ను గుర్తించి నవంబర్ లోపు వారి స్క్రీనింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం, బీపి వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ల్యాబ్ లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.లిఅనంతరం పెద్దపల్లి శాంతి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్లి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ఏరియా, తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవానీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అధికారులు ఇందిరమ్మ ఇండ్లు గురించి సర్వే చేసిన విషయంలో తప్పులు దొర్లుతున్నాయి.

**- జల్లె జయరాజు సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :-** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ టౌన్ శాఖ సమావేశం ఎండి యాకూబ్ పాషా అధ్యక్షతన నిర్వహించడమైనది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేద వాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనాయి కానీ అర్హులైన వారికి కాకుండా ఇండ్లు ఉన్నవాళ్లకు కూడా ఇండ్లు మంజూరు చేశారని అన్నారు.కొన్నిచోట్ల అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన సందర్భాల్లోకూడ తప్పులు దొర్లయని అన్నారు. కూలిపోయిన ఇండ్లను స్లాబ్ గా ఇల్లు అధికారులు చూపించడంతో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు రాకుండా పోయిందన్నారు.ఇదేందని అధికారులను నాయకులను అడిగితే రెండో విడతలో నీకు ఇల్లు వస్తుందని దాటవేస్తున్నారు.ఇప్పటికీ గ్రామాలలో రెండో విడత ఇండ్లు కూడా మంజూరైనయని గుర్తు చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నాయకులు స్పందించి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇల్లు నిర్మించుకున్న వారందరికీ తక్షణమే ఇంటి బిల్లులు మంజూరు చేయాలని,ఇండ్లు మంజూరై ఇల్లు నిర్మించుకోలేని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.ఈ కార్యక్రమంలో వేల్పుగొండ సావిత్ర,షేక్ మహబూబ్ బాషా,దాసరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కాటుతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మనీష్ కుమార్ నీ పరామర్శించిన ఎమ్మెల్యే.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :-** నారాయణపురం గ్రామానికి చెందిన మనీష్ కుమార్ అనే 6 సం" బాలుడి పై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు.చికిత్స నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రిలో తరలించారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆసుపత్రికి వెళ్లి,చికిత్స పొందుతున్న బాలుడి ని పరామర్శించారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు.గాయపరిచినా వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ుతాళ్ల పూసపల్లి గ్రామంలో సిసి రోడ్డు,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం.**

**ుకొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్**



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :**

-గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూకే మురళి నాయక్ అన్నారు.మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత,అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు.నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటీ కొమురయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య,కార్యదర్శి శీలం యాకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాములు ,పెటెరి వెంకన్న, కాలేరు వెంకన్న మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,రవి,నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి సి మరియు రోటరీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు అందజేత






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బూర్గంపహాడ్ మండలం/ మొరంపల్లి బంజర. అక్షరం న్యూస్/ జూలై 31:**

ఐ టి సి మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను మొరంపల్లి బంజర పీహెచ్సీ నందు సుమారు 15 కిట్లు మరియు బూర్గంపాడు సిహెచ్సి నందు సుమారు 15 కిట్లను అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని పుట్టే పిల్లలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని వారికి పది రకాల పౌష్టికాహారాన్ని అందజేశామని, గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోప సమస్యలు ఉండకూడదని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వారి ఆరోగ్యం మరియు పుట్టబోయే పిల్లల ఆరోగ్య రీత్యా తగిన జాగ్రత్తలు డాక్టర్ల సలహా మేరకు పాటించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ టి సి సీనియర్ మేనేజర్స్ చెంగల్ రావు, చాంద్ పాషా, డిపి రాయ్ , హాస్పిటల్ డాక్టర్స్ కే శ్రావణి గైనకాలజిస్ట్, డాక్టర్ తిరుపతి డెంటిస్ట్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీకే 5 గనిలో పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /31 జూలై/ అక్షరం న్యూస్:** పీవీకే 5 మైన్ నందు సిలివెరి రామస్వామి, పోషయ్య ఉద్యోగులు పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ రామస్వామి, పోశం ఇద్దరు ఉద్యోగులు కంపెనీలో గత 38 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్స్ లేకుండా సర్వీస్ పూర్తి చేయడం గొప్ప విషయమని తెలిపినారు. వీరు ఇద్దరు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారులు సూపర్ వైజర్ల సూచనలను పాటిస్తూ విధులు నిర్వహిచే వారని కొనియాడినారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని కోరినారు.రామస్వామికి, పోశం కి ఐ ఎన్ టీ యు సి తరపున పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సాంబమూర్తి, వై శంకర్, సీతారాం, వీరన్న, ఘన్ శ్యామ్, కొమ్ము సాంబయ్య, హుస్సేన్, రోహిత్, సారయ్య,ఎన్ శంకర్, బాలు,వీరితో పాటు అన్ని యూనియన్ ల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు పంట క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 31/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మండలంలోని బెరువాడ శివారు చెరువు ముందు తండాలో పత్తి మరియు మిరప నారుమడి,వివిధ పంట క్షేత్రాలను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మరియు వ్యవసాయ విస్తరణ అధికారి పెనుగొండ యన్.సాయిచరణ్ సందర్శించి రైతులకు ప్రస్తుత సీజన్లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.మిరప నారుమాడి యాజమాన్య పద్ధతుల మీద సలహాలు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రస్తుతము పత్తిలో రసం పీల్చే పురుగులైన పెనుబంక,పచ్చ దోమ ఉధృక్తి పెరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవలని వారు సూచించారు.అదే విధంగా పై పాటుగా నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని వారు సూచించారు.అనంతరం పిఎసిఎస్ కేసముద్రం సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది.

## మృతి చెందిన టిఆర్ఎస్ నేత కుటుంబానికి హరీష్ రెడ్డి 50 వేల ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కీ. శే . బండారి సంతోష్ అకాల మరణం చెందగా వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించారు. గతం లో చెప్పినట్టుగా వారి పిల్లల చదువు కొరకు ఈ సంవత్సరానికి కాను 50,000 రూపాయల చెక్ నీ బండారి సంతోష్ ఇంటికి వెళ్ళి 40 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలాగే వీహెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో సంతోష్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము, 40 వ డివిజన్ విహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి తిరుపతి తో పాటు బిఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు చల్లా విజయలక్ష్మి . బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగురి శ్యాంసుందర్ ,కొండా సురేష్ వద్దిరాల రమేష్ . డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆయిల్ల నాగరాజు.లియూత్ అధ్యక్షులు కొత్తూరి భానుచందర్. ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం. సోషల్ మీడియా ఇంచార్జ్ మచ్చ మధుకర్ తోపాటు వీహెచ్ ఆర్ ఫౌండేషన్ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు

# ట్రేడింగ్ సమయం పొడిగింపు ఇప్పట్లో లేనట్లే..!



ముంబయి: డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ సమయం పొడిగించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ చేసిన ప్రతిపాదనను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ పక్కనపెట్టింది. స్టాక్ బ్రోకర్ కమ్యూనిటీలో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఎన్ఎస్ఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ కార్యకలాపాలు మధ్యాహ్నం 3.30 గంటలతో ముగుస్తున్నాయి. క్యాష్, ఎఫ్అండ్ఓ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ కూడా అదే సమయంతో నిలిచిపోతోంది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు వీలుగా తొలి దశలో ఇండెక్స్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌ను సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించాలని ఎన్ఎస్ఈ సెబీకి ప్రతిపాదించింది. రెండో దశలో రాత్రి 11.30 గంటల వరకు, మూడో దశలో క్యాష్ మార్కెట్ ట్రేడింగ్ గంటలను సాయంత్రం 5 గంటల వరకు పొడిగించాలని తన ప్రతిపాదనల్లో పేర్కొంది. దేశీయ కాలమానం ప్రకారం.. మన మార్కెట్ల అనంతరం యూరోపియన్ మార్కెట్లు ప్రారంభమవుతాయి. అమెరికా మార్కెట్లు రాత్రి 7 గంటలకు(భారతీయ కాలమానం ప్రకారం) తెరుచుకుంటాయి. దీనివల్ల మార్కెట్ అనంతరం అంతర్జాతీయంగా ఏదైనా పరిణామం జరిగితే.. దానికి అనుగుణంగా ట్రేడర్లు అప్రమత్తం అవ్వడానికి వీలుంటుందని ఎన్ఎస్ఈ పేర్కొంది. ఎన్ఎస్ఈ చేసిన ఈ ప్రతిపాదన పట్ల కొందరు స్టాక్ బ్రోకర్లు అభ్యంతరాలు లేవనెత్తారు. ట్రేడింగ్ సమయం పెంపు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల అదనపు మ్యాన్ పవర్ కూడా అవసరం పడుతుందని, నిర్వహణ పరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంప్రదాయ స్టాక్ బ్రోకర్లు సెబీకి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. డిస్కౌంట్ బ్రోకర్లు మాత్రం గడువు పొడిగింపునకు మొగ్గు చూపారు. ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈ నిర్ణయాన్ని సెబీ పక్కనపెట్టింది. భవిష్యత్‌లో బ్రోకర్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే ట్రేడింగ్ సమయం పెంపు పట్టాలెక్కే అవకాశం ఉంది.

## బిజినెస్

### నెల క్రితం ప్రమోషన్.. ఇప్పుడు లేఆఫ్.. టెస్లాలో భారత టెకీ ఆవేదన!




టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్నాయి. చాలా మంది తమ ఉద్వాసన పట్ల షాక్‌కు గురవుతున్నారు. తమ ఆవేదనను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంటున్నారు. ఓ ప్రముఖ నివేదిక ప్రకారం.. ఏప్రిల్‌లో టెక్ కంపెనీలు దాదాపు 21,500 మంది ఉద్యోగులను తీసేశాయి. గత నెల తొలగింపులు టెస్లాతో ప్రారంభమయ్యాయి. అందులో ఓ భారత టెకీ కూడా ఉన్నారు. దాదాపు ఏడేళ్ల పాటు పనిచేసిన ఆమె స్టోరీని సోదరుడు జతిన్ సైనీ లింక్డిన్‌లో పంచుకున్నారు. టెస్లాలో తన సోదరిని తొలగిస్తూ పంపిన మెయిల్ స్క్రీన్‌షాట్లను జతిన్ సైనీ ఓ పోస్ట్‌లో పంచుకున్నారు. ఎలాన్ మస్క్‌కు చెందిన ఆ కంపెనీలో తన సోదరి ఏడేళ్ల పాటు కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. గత శుక్రవారం తొలగించేసినట్లు వెల్లడించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా తన రోల్‌ను తీసేస్తున్నట్లు మెయిల్‌లో పేర్కొన్నారు. అయితే, నెల క్రితమే సోదరికి ప్రమోషన్ వచ్చినట్లు సైనీ తెలిపారు. న్యూజెర్సీ నుంచి వాషింగ్టన్‌ను మారేందుకు కూడా సిద్ధమైనట్లు చెప్పారు. ఈ విషయం తెలిసి తమ కుటుంబం చాలా సంతోషించినట్లు చెప్పారు. కానీ, మే 3న ఆఫీసుకు వెళ్తే తన కార్డు పనిచేయకపోవటంతో తన ఆశలన్నీ అడియాసలైనట్లు వాపోయారు. ఆమె టీమ్‌లో దాదాపు 75 శాతం మందిని తొలగించినట్లు వెల్లడించారు. ఏడేళ్లు కష్టపడి పనిచేసిన తర్వాత ఒక్క ఈమెయిల్‌తో బయటకు పంపడం పట్ల తన సోదరి తీవ్ర ఆవేదనకు గురైనట్లు తెలిపారు. టెస్లా కార్ల విక్రయాలు ఈ మధ్య గణనీయంగా పడిపోయిన విషయం తెలిసిందే. మరోవైపు ప్రత్యర్థి సంస్థల నుంచి పోటీ కూడా ఎక్కువవుతోంది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విక్రయాలు పెంచడం కోసం ధరలను తగ్గించింది. త్వరలో అందుబాటు ధరలో కొత్త కార్లను తీసుకురానున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఖర్చులను తగ్గించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న దాదాపు 10 శాతం మంది సిబ్బందికి ఉద్వాసన పలికింది.

## కోరమాండల్ ఇంటర్నేషనల్ బోర్డులో ఇద్దరు కొత్త డైరెక్టర్లు

ఎరువులు, సస్య రక్షణ ఉత్పత్తులు అందించే కోరమాండల్ ఇంటర్నేషనల్ బోర్డులో ఇద్దరు కొత్త డైరెక్టర్లు అరుణాచలం వెల్లాయన్, నారాయణన్ వెల్లాయన్ నియమితులయ్యారు. వీరు అయిదేళ్ల పాటు బోర్డులో కొనసాగుతారు. అరుణాచలం వెల్లాయన్ చెన్నై లయోలా కాలేజీలో బీకామ్ చదివారు. తదుపరి యూకేలోని లాంకస్టర్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సీ (అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్) పట్టా పుచ్చుకున్నారు. ఈఐడీ ప్యారీ ఇండియా, చోళమండలం ఎంఎస్ జనరల్ ఇన్సూరెన్స్ తదితర సంస్థల్లో పనిచేశారు. నారాయణన్ వెల్లాయన్ యూకేలో యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ నుంచి ఎల్ఎల్‌బీ (హానర్స్) పూర్తి చేశారు. 2010 నుంచి కోరమాండల్ ఇంటర్నేషనల్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. 'ఎకోజెన్'లో వాటా పెంచుకున్న కోరమాండల్: ఎకోజెన్ అనే క్లైమేట్ స్మార్ట్- డీప్‌టెక్ కంపెనీలో కోరమాండల్ ఇంటర్నేషనల్ తాజాగా రూ.24 కోట్లు పెట్టుబడి పెట్టింది. తన అనుబంధ సంస్థ అయిన దేర్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా ఈ పెట్టుబడి పెట్టడంతో, ఎకోజెన్‌లో కోరమాండల్ వాటా 5.54 శాతానికి పెరిగింది. ఎకోజెన్ 2022-23లో రూ.274 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. సమీప భవిష్యత్తులో ఆఫ్రికా, ఆగ్నేయ ఆసియా దేశాలకు తన సేవలను విస్తరించే సన్నాహాల్లో ఆ సంస్థ ఉన్నందునే, అదనపు పెట్టుబడి సమకూర్చినట్లు కోరమాండల్ సీఎఫ్ఓ జయశ్రీ శఠగోపన్ వివరించారు.

Coromandel
FUTURE POSITIVE

# ఆరోగ్యం- మహాభాగ్యం

## జాగ్రత్తగా లేకపోతే ఈ సమస్యలు తప్పవు!



లైంగిక హింస, సురక్షితమైన గర్భనిరోధక సాధనాలు/పద్ధతులు పాటించకపోవడం.. ఇలా కారణమేదైనా అవాంఛిత గర్భం దాల్చడం, సమాజానికి/ కుటుంబానికి భయపడి గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లోనే తమకు తామే అబార్షన్ చేసుకునే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఏడాదికి సుమారు యాభై వేల మంది మహిళలు మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. అంతేకాదు.. ఇలాంటి స్వీయ వైద్యం భవిష్యత్తులో సంతానలేమితో పాటు ఇతర ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకూ కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం రండి..

**ఇన్ఫెక్షన్‌తో సంతానలేమి!**

ఇంట్లోనే అబార్షన్ చేసుకునే క్రమంలో మాత్రలు వాడడం, లేదంటే ఇతర పరికరాల్ని ఉపయోగించడం వల్ల గర్భాశయం పూర్తిగా శుభ్రపడకపోవచ్చు. తద్వారా అధిక రక్తస్రావం, జననాంగాల్లో ఇన్ఫెక్షన్.. వంటి తీవ్ర సమస్యలు తలెత్తచ్చు. ఇది క్రమంగా గర్భా శయం వరకు పాకి సంతానలేమికి సైతం దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇన్ఫెక్షన్ మూలంగా రక్తం కలుషితమవడం, ఇది శరీరమంతా పాకి ప్రాణ సంకటం కావచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇలాంటి అసురక్షిత గర్భ స్రావాలకు పూర్తి దూరంగా ఉండడం మంచిదని చెబుతున్నారు.

**అధిక రక్తస్రావంతో ముప్పు!**

స్వీయ అబార్షన్లు అధిక రక్తస్రావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్నే పేర్కొంటున్నారు. ఇలాంటి అసురక్షిత పద్ధతుల వల్ల ఒక్కోసారి రక్తనాళాలు డ్యామేజ్ అయి అంతర్గత రక్తస్రావం అయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు. ప్రాణాల మీదకు వచ్చే దాకా ఈ సమస్యను గుర్తించలేం. అలాగే గర్భస్రావం చేసుకోవడమంటే బలవంతంగా నెలసరిని ప్రారంభి ంచడమే! ఈ క్రమంలో అయ్యే బ్లీడింగ్‌ని అదుపు చేయడం కష్టమే అంటున్నారు నిపుణులు. ఇలా ఈ రెండు పద్ధతుల కారణంగా ఎక్కువ మొత్తంలో రక్తం బయటికి వెళ్లిపోయి రక్తహీనత తలెత్త డంతో పాటు అవయవాలకు రక్తం, ఆక్సిజన్ అందక అవి దెబ్బతి నడం, ఒక్కోసారి ప్రాణాలకూ ముప్పు వాటిల్లచ్చని చెబుతున్నారు.

## చింతచిగురు...నోరూరు!

చింతచెట్టు చిగురు చూడు... చిన్న దాని పొగరు చూడు... చింతచిగురు పుల్లగున్నాదోయి... నా సామిరంగా చిన్నదేమో తియ్యగున్నాదోయ్... అంటూ అందాల చిన్నదాన్ని చింత చిగురుతో పోల్చి వర్ణించాడో సినీ కవి. వర్ణనకే కాదు... వండినా అద్భుతంగా ఉండే చింతచిగురు రుచికి ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే. పచ్చబంగారంలా చిటారు కొమ్మన మిలమిల మెరిసే ఈ చిగురును తింటే ఆరోగ్యం గురించి చింత కూడా అవసరం లేదట. ఉండీలేనట్టుగా పులుపూ కాస్త వగరూ కలబోసుకుని భలే రుచిగా ఉంటుంది చింతచిగురు. ఎర్రెర్రని లేలేత చిగురు అయితే కాస్త తియ్యగానూ ఉంటుంది. ఈ చింతచిగురును పప్పులో వేసినా... తాలింపు పెట్టి పులిహోర చేసినా...మాంసాహారంతో ముడి పెట్టి మసాలాలు దట్టించి కూర వండినా అదుర్స్ అనాల్సిందే. పాకశాస్త్రంలో దీంతో ఎన్ని ప్రయోగాలు చేసినా ఫస్ట్ క్లాస్‌లో పాసైపోవడం ఖాయం. ధరతోపాటు రుచిలోనూ పోటీపడగల ఈ చిగురును- అలానే తినేసినా కాస్త ఉప్పు అద్దుకుని నోట్లో వేసుకున్నా వహ్వా అనకమానరు ఎవరైనా. అందుకే ఏ దేశంలో ఉన్నా... వేసవిలో మాత్రం చింతచిగురును ఓ పట్టుపట్టాల్సిందేనంటారు చాలామంది. లేలేత ఎరుపూ, ఆకుపచ్చ వర్ణాలూ కలగలిపిన తాజా చిగురుతో కూరలూ, వేపుళ్లూ, రోటిపచ్చడీ, కారంపొడులతోపాటు- చికెన్, మటన్, రొయ్యలూ, ఎండుచేపలతో కలిపి మాంసాహార కూరలూ వండుకుంటారు.

వేసవికి వీడ్కోలు పలికి... వర్షాలకు స్వాగతం పలికే సమయానికి చింత చిగురు సీజన్ అయిపోయి... ఆకు ముదిరిపోతుంది. కాబట్టి ఏడాదంతా చింతచిగురు రుచిని ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఉప్పూ, పసుపూ పట్టించి నిల్వ చేసుకుంటారు కొందరు. మరికొందరేమో కూరల్లోకీ, అన్నంలోకీ పొడి కూడా చేసి పెట్టుకుంటారు. చింతచిగురు అంత మొత్తంలో మాకు దొరకదు కదా అనుకునేవారికోసం ఆన్‌లైన్‌లోనే పలు రూపాల్లో అందుబాటులో ఉంది. పచ్చడీ, కూరల్లోకి పొడీ, చిగురు కారంపొడే కాక, డ్రైడ్ చింతచిగురు కూడా దొరికేస్తోంది. ఎప్పుడంటే అప్పుడు తెప్పించుకుని రుచి చూసేయొచ్చు. కుండీల్లోనే చిగురు...పోషకాలభరితమైన చింతచిగురు వందగ్రాముల ధర





రూ.100పైనే పలుకుతోంది. అమ్మో అంత ఖరీదుపెట్టి కొనుక్కోవాలా అనుకునేవాళ్లూ, ఏడాదంతా తాజాగా రుచి చూడాలనుకునేవాళ్లూ... మేడ మీదనో, బాల్కనీల్లోనో ఈ చిగుళ్లను పూయిస్తున్నారు. కుండీల్లో చింత గింజల్ని నాటుకోగా వచ్చిన మైక్రోగ్రీన్స్‌తోనూ నచ్చినట్టుగా గరిట తిప్పుతిన్నారు. అందుకోసం కొన్ని చింత గింజలు తెచ్చి పెట్టుకుంటే.... చింత ఇంట్లోనే చిగుళ్లు వేస్తుంది. కృష్ణాజిల్లా ఈడ్పుగల్లుకు చెందిన రైతు శ్రీనివాసరావు ఎకరం జామతోటలో చిగురుకోసమే చింతను అంతర పంటగా సాగు చేసి... వేసవిలో లక్షలు సంపాదిస్తున్నాడు. మరి అంత డిమాండ్ ఉన్న చింతచిగురుఆరోగ్యానికి ఎన్నోరకాలుగానూ మేలు చేస్తుంది. చింతపండులో కంటే చిగురాకులోనే పోషకాలు అధికం. ప్రొటీన్లు ఎక్కువగానూ కొవ్వు పదార్థాలు తక్కువగానూ లభించే చింతచిగురు(వందగ్రాములు)లో దాదాపు 115 క్యాలరీలు, రెండు గ్రాముల కొవ్వు, ఆరు గ్రాముల ప్రొటీన్, పద్దెనిమిది గ్రాముల కార్బోహైడ్రేట్లు, 140 గ్రాముల ఫాస్పరస్, గ్రాము మెగ్నీషియం వంటి ఎన్నో పోషకాలుంటాయి. తరచూ తీసుకోవడం వల్ల డైటరీ ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కీళ్ల నొప్పులను తగ్గించడానికి ఈ ఆకులు మంచి ఔషధంలా పని చేస్తాయి. విటమిన్ సి, టార్టారిక్ యాసిడ్‌లు రోగనిరోధకశక్తిని వృద్ధిచేస్తాయి. చింతచిగురును ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎర్రరక్తకణాల సంఖ్య పెరిగి రక్తం శుద్ధి అవుతుంది. పిల్లలకు తినిపిస్తే నులిపురుగులూ, జీర్ణసంబంధ సమస్యలూ దూరమవుతాయి. చింతచిగురు ఉడికించిన నీళ్లను పుక్కిలిస్తే గొంతు నొప్పీ, మంటా, వాపూ తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల శరీరంలో ఇన్ఫెక్షన్లు దూరమవుతాయి. ఇది కాలేయాన్ని రక్షించడంతోపాటు జీర్ణక్రియల్ని మెరుగుపరుస్తుంది. మధుమేహం ఉన్నవారు చింతచిగురును తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఈ చిగురు రసంలో కాస్త పటికబెల్లం కలిపి తీసుకుంటే ఒంట్లో వేడీ, వాతం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఎన్నో సుగుణాలున్న చింతచిగురును ఈ ఒక్క సీజన్‌లో తిన్నా చాలు... ఆరోగ్యపరంగా చింతలెన్నో దూరమవుతాయి.

## మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి

- దేవస్థాన ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇవ్వాలి
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 31 /అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన మాడవీధుల అభివృద్ధిలో సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని దేవస్థానం ఆధ్వర్యంలో వ్యాపార కాంప్లెక్సును నిర్మించి చిరు వ్యాపారస్తులకు తక్కువ ధరలకు అద్దెలకు ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం రామాలయ మాడవీధుల అభివృద్ధి కోసం కూల్చివేసిన దుకాణ సముదాయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు కూల్చివేతలతో సర్వం కోల్పోయామని చిన్నచిన్న షాపు లలో అద్దెలకుంటూ రామయ్య ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు ఇప్పుడు నిలువ నీడ లేకుండా పోతుందని తమ ఆవేదనను మచ్చ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధిని ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ఎన్నో ఏళ్లగా రామయ్య ని నమ్ముకుని షాపులను అద్దెలకు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవించే వందలాది కుటుంబాలు ఈరోజు వీధిన పడుతున్నాయని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులపై ఉందని అన్నారు. మాడవీధులకు ఆటంకం లేకుండా దేవస్థానం ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్సును నిర్మించి చిరు వ్యాపారస్తులకు సాధారణ ధరలకు అద్దెకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న నిర్మాణాలను కూల్చేసిన అధికారులు ఆ వ్యర్థాలను తొలగించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అప్రభావంతో రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే ఆ వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఒకటవ వార్డు కన్వీనర్ ధనకొండ రాఘవయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పార్వతి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి అజయ్ కుమార్ ఉపేంద్ర కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కిరణ్ స్టార్ ఫ్లెక్సీ వార్షికోత్సవ వేడుక

**నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 31 /అక్షరం న్యూస్ : వార్షికోత్సవం, పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ముందుగా శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ... 2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగింది. షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో... 13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు.రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ గా షేక్ అజ్మతుల్లా నియామకం.



హైదరాబాద్ / జూలై 31 / అక్షరం న్యూస్ : -

సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ హైదరాబాదు జిల్లా కు చెందిన షేక్ అజ్మతుల్లా ని నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్ట మంటే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సంస్థల నుండి సమాచారం అడిగి తెలుసుకునే హక్కు అని ప్రతి అధికారి పాలన లో పారదర్శకత - జవాబుదారి తనంతో పనిచేయాలని ఈ సందర్భంగా అమీర్ అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సొసైటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాజంలో ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ.. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని షేక్ అజ్మతుల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చట్టబోయిన విద్యాసాగర్, శ్యామ్, వరంగల్ జిల్లా కమిటీ హాజరు కావడం జరిగింది.

# చొప్పదండిలో అనధికారకంగా మీ సేవ కేంద్రములు నడుపుతున్న ఆన్ లైన్ సెంటర్లు

- చర్యలు తీసుకోవాలని చొప్పదండి తహసిల్దార్ కి వినతి పత్రం
- ఇచ్చిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు
- చర్య తీసుకుంటామని చెప్పిన తహసీల్దార్



చొప్పదండి /కరీంనగర్, జులై 31 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లో అనధికారకంగా మీ సేవ కేంద్రములు నడుపుతున్న ఆన్లైన్ సెంటర్ ల పై చర్యలు తీసుకోవాలని చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కి చొప్పదండి మండల మీసేవ కేంద్రాల నిర్వాహకులు వినతి పత్రం ఇచ్చినారు. చొప్పదండి పట్టణం లోని ఆన్ లైన్ కేంద్రాల వారు మీసేవా అనుమతి ఫ్రాంచీజ్ లేకున్నా కూడా ఆన్ లైన్ సెంటర్ నడుపుతూ వేరే జిల్లా, వేరే మండలము లకి సంబందించిన మీసేవ లాగిన్ తెసుకుని, వారి ఆన్ లైన్ కేంద్రాలలో మీసేవ సర్వీస్ లు చేస్తున్నారు . ఇటువంటి చర్యల వలన వారు ఏదయినా సర్వీస్ ఫ్రాడ్ చేసినా కూడా ప్రజలు నష్ట పోవాల్సి వస్తుందని, అలాగే వాళ్ళు ఇచ్చిన సర్టిఫికెట్ ల వెనుక వైపు కనీసం సెంటర్ ముద్ర, సంతకము కూడా చేయట్లేదని, ఇటువంటి సర్టిఫికెట్ లు ప్రజలు ,విద్యార్థులు ఏదయినా ఆఫీసుకి గాని ఏదయినా అడ్మిషన్స్ కౌన్సిలింగ్ కి గాని , ఉద్యోగం కి గానీ,ఎక్కడికి అయినా తీసుకువెళ్తే సర్టిఫికెట్ లపై ముద్ర, సంతకం లేని సర్టిఫికెట్ లను వారు ఒప్పుకోకపోతే ప్రజలు, విద్యార్థులు వ్యయ ప్రయాసకి గురి కావాల్సి వస్తుందని,తాము చొప్పదండి మండలం , పట్టణం లో మీసేవ కేంద్రము నడుపుకునుటకు ప్రభత్వము నుంచి , కలెక్టర్ నుంచి , ఈ సేవా డైరెక్టరేట్ హైదరాబాద్ నుంచి ఫ్రాంచైజీ తీసుకుని మీసేవ కేంద్రాలమను నడుపుతున్నామని మీసేవ కేంద్రం నిర్వాహకులు తెలిపారు.

అలాగే కొందరు చొప్పదండి పట్టణములో ఆన్ లైన్ సెంటర్ లు నడుపుతూ మీసేవ ఫ్రాంచైజీ వారికి లేకున్నా కూడా తమ ఆన్ లైన్ కూడా మీసేవ సెంటర్ అని చెపుతూ ప్రజలను తపుదోవ పట్టిస్తున్నారని,కావున మాయందు దయతలచి చొప్పదండి మండల ప్రజల శ్రేయస్సు రీత్యా అనదికారికంగా మీసేవ సర్వీస్ లు నడిపి సర్టిఫికెట్ లు ఇస్తున్న ఆన్లైన్ కేంద్రాలపై చర్యలు తీసుకోగలరాని మండలం లోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మీసేవ కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతు అనదికారికంగా నడుపుతున్న మీసేవ కేంద్రాలపై తప్పకుండ చర్యలు తీసుకుంటానని తెలిపారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్ లు కళ్లెం సంతోష్ రెడ్డి, చల్ల కృష్ణ, మామిడాల వెంకటేష్,నూనె సంజీవ్, దూస వేణులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు, వసతులు మరిచారు..

- ఫ్రీ కరెంట్ లేని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- సమస్యల వలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు
- సిపిఎం సర్వేలో వెల్లడి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 31 /అక్షరం న్యూస్ : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి నెలలు గడుస్తున్న ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వసతులు మరిచారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 8వ వార్డు మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ కాలనీ నందు సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. సమస్యలు పరిష్కరించాలని అధికారులకి ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి ఫ్రీ కరెంటు ఇవ్వకుండా బిల్లులు కట్టమని అంటున్నారని మనుబోతుల చెరువు కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు సిపిఎం సర్వే బృందం కు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హడావిడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రభుత్వం వైఫల్యం చెందారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఫ్రీ కరెంట్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రిపూట దొంగలు, రౌడీ మూకలు వచ్చి తలుపులు కొట్టి హంగామా సృష్టిస్తున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల చుట్టూ మట్టి పోసి చదును చేయకపోవడం వల్ల వర్షపు నీరు నిలువ ఉండి మురుగు వాసన వచ్చి దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఈ బ్లాక్ ముందు రోడ్లు వేయలేదని తక్షణమే రోడ్లు వేయాలని కరెంటు స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టిక్ ట్యాంకుల పైన పైపులు విరిగిపోయాయని మూతలు తీసి ఉండడంతో పిల్లలు అందులో పడిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్ద పారిశుధ్యం చేపట్టి బ్లీచింగ్ దోమల మందు పిచికారి చేయాలని కోరారు. మిషన్ భగీరథ పైపులు వేసి కనెక్షన్లు ఇవ్వలేదని తక్షణమే కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పార్టీ సభ్యులు సక్కుబాయి, నాగమ్మ,చిట్టెమ్మ, సీనమ్మ, భద్రమ్మ, కుమారి, బత్తిని బాలరాజు దేవుడి రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఫుట్ పాత్ పై షెడ్ తొలగించాలని మెమోరాండం

- జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఏర్పాటుచేసిన షెడ్డు నిర్మాణం తొలగించాలి.
- సెప్టిక్ ట్యాంక్ ను కబ్జా చేశారని ఈవో కి విన్నవించిన నాయకులు
- సమస్యను పరిష్కరిస్తానని తెలియజేసిన గ్రామపంచాయతీ ఈవో
- ఈవో దృష్టికి తీసుకెళ్లిన ఆటో యూనియన్ జేఏసీ వివిధ సంఘాల పార్టీల నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 31 /అక్షరం న్యూస్ : పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ ఎదురుగా గ్రామపంచాయతీ భద్రాచలం వారు టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు దాన్ని పక్కనే సెప్టిక్ ట్యాంక్ పైన కొంత మంది కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాల పార్టీల నాయకులు ఆటో యూనియన్ జెఏసి నాయకులు ఈవో దృష్టికి తీసుకెళ్లారు గత 30 సంవత్సరాలకు పైచిలుకు ఆటో స్టాండ్ నిర్మాణం ఉందని ఆ ఆటో అడ్డాని నమ్ముకొని వందల మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారని దాని పక్కనే ఈమధ్య కాలంలో గ్రామపంచాయతీ వారు టాయిలెట్స్ రూములు ఏర్పాటు చేశారని దాని పక్కన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఉన్న దానిపైన కొంతమంది కబ్జాదారులు ఆర్థికంగా స్థిరపడిన వాళ్లు రేకుల షెడ్డు ఏర్పాటు చేసి ఫ్రూట్స్ వగైరా వ్యాపారం చేస్తున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు అంతేకాకుండా టాయిలెట్స్ పక్కనే ఫ్రూట్స్ అమ్మడం వలన ఈగలు దోమలు ఆ పండ్ల పైన వాడుతున్నాయని ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని వారు ఈవో దృష్టికి తీసుకెళ్లారు ప్రజలు అక్కడ ఆగి ఆటో ఎక్కే పరిస్థితి ఉందని వాళ్లని కూడా ఎక్కనియ్యకుండా చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వ భూమి ఫుట్ పాత్ సెప్టిక్ ట్యాంక్ ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని వారు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసుని కోరారు గ్రామపంచాయతీ ఈవో స్పందించి పరిశీలించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని తీసే విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు ఈ మెమోరాండం ఇచ్చిన వారిలో ఆటో యూనియన్ జేఏసీ ప్రెసిడెంట్ శంకర్ వివిధ ప్రజా కుల పార్టీ నాయకులు పూనెం కృష్ణ దొర మునిగేళ్ల శివ ప్రసాద్ శెట్టి రాజారత్నం పూ నెం ప్రదీప్ సాధన పల్లి సతీష్ పెళ్ళాం నరేష్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు

**నగల కోసం ప్రజలు వెతుకులాట**

**నెట్టింట వైరల్‌గా మారిన దృశ్యాలు**



బీజింగ్,జూలై31(అక్షరం న్యూస్ )
చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెళ్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ-లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు- దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సులో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు- తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

**పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి**

**పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య**

వాషింగ్టన్,జూలై31(అక్షరం న్యూస్ )
: భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము.



బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?



న్యూఢిల్లీ,జూలై31(అక్షరం న్యూస్ )
పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రద్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్దం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

**ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?**

న్యూఢిల్లీ,జూలై31((అక్షరం న్యూస్ )
యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.
యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

తిరుమల,జూలై31((అక్షరం న్యూస్ )
కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్ష

### లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై



స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్ష రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్ష రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్ష లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## నాచారంలో కొత్త మల్టీప్లెక్స్

### లాంఛనంగా ప్రారంభించిన దిల్ రాజు

హైదరాబాద్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్. మూవీ లవర్స్‌ని అలరించడానికి మరో కొత్త మల్టీప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. అత్యంత విలాసవంతమైన, అధునాతన సౌకర్యాలతో కూడిన యూకే సినీప్లెక్స్ నాచారంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్‌లతో పాటు శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ 4-స్క్రీన్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, యూకే సినీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉందని ప్రశంసించారు. 'సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీమతి పృతికా ఉదయ్, శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు- పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు. యూకే సినీప్లెక్స్ కేవలం ఒక సినిమా థియేటర్ మాత్రమే కాదని, ఇది ఒక పూర్తిస్థాయి వినోద అనుభూతి అని నిర్వాహకులు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో పాటు-, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇక నాచారంలో కొత్తగా ప్రారంభమైన సినీప్లెక్స్ నగరవాసులకు సరికొత్త సినిమా అనుభూతిని అందించబోతుంది. ఈ మల్టీప్లెక్స్ ప్రేక్షకులకు అత్యంత సౌకర్యాన్ని అందించే మృదువైన సీటింగ్, విలాసవంతమైన వీక్షణ కోసం ప్రీమియం రిక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలను ఏర్పాటు- చేసింది. సినిమాలోని ప్రతి ధ్వనినీ స్పష్టంగా వినిపిస్తూ, ప్రేక్షకులను సినిమా ప్రపంచంలో లీనం చేసే అట్మాస్ సౌండ్ వ్యవస్థను కలిగి ఉంది. దృశ్యాలను స్పష్టంగా, మెరుగైన నాణ్యతతో చూడటానికి లేజర్ ప్రొజెక్షన్, అద్భుతమైన దృశ్య అనుభవం కోసం సిల్వర్ స్క్రీన్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు-, ప్రేక్షకుల కోసం లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్‌విచ్‌లు, డెజర్ట్‌లు వంటి రుచికరమైన ఆహారం, పానీయాలు కూడా ఒకే చోట లభించడం యూకే సినీప్లెక్స్ ప్రత్యేకత. నాచారంలో యూకే సినీప్లెక్స్ ప్రారంభం హైదరాబాద్ నగర వినోద రంగానికి ఒక సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

## రుణం ఇప్పిస్తానంటూ 5కోట్లకు టోకరా

### తమిళ నటుడు శ్రీనివాసన్ అరెస్ట్

తమిళ సినీ పరిశ్రమలో 'పవర్ స్టార్'గా గుర్తింపు పొందిన ఎస్. శ్రీనివాసన్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఢిల్లీకి చెందిన ఓ సంస్థను రూ.1000 కోట్ల రుణం ఇప్పిస్తానంటూ హామీ ఇస్తూ, అడ్వాన్స్‌గా రూ.5 కోట్లు తీసుకుని మోసం చేసిన ఆరోపణలపై ఆయనను ఢిల్లీ పోలీసులు చెన్నైలో అరెస్ట్ చేశారు. 2010లో 'బ్లూ కోస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిటెడ్' అనే సంస్థకు రూ.1000 కోట్లు లోన్ ఇప్పిస్తానని శ్రీనివాసన్ హామీ ఇచ్చాడట. దీనికి బదులుగా.. వారి దగ్గర నుంచి రూ.5 కోట్లు- అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. నెల రోజుల్లో లోన్ వస్తుందని రాకపోతే డబ్బులు తిరిగిఇస్తానని హామీ ఇచ్చాడు. అయితే నెల కంటే ఎక్కువ రోజులు గడుస్తున్న లోన్ మంజూరు కాకపోవడంతో మోసపోయామని గుర్తించిన సంస్థ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. అయితే ఈ కేసుపై విచారణ చేపట్టిన పోలీసులు.. దర్యాప్తులో భాగంగా రూ. 5 కోట్లు- నేరుగా శ్రీనివాసన్, అతని భార్య బ్యాంకు ఖాతాలకు బదిలీ అయినట్లు- గుర్తించారు. అంతేకాదు ఈ డబ్బుని అతడి వ్యక్తిగత అవసరాల కోసంతో పాటు- సినిమాల నిర్మాణానికి ఉపయోగించినట్లు తేలింది.

## ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

# విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా

ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు. గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది. స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది.గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0-2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.







# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు





పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు.మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ణష్ట్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

### ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..

ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్-19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎస్కే తరపున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5 మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది.





%ఖూా%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూా% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.

ఆస్ట్రేలియా పర్యటనకు భారత అండర్-19 జట్టు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), డి. దీపేష్, నమన్ పుష్పక్, రాహుల్ కుమార్,హెనిల్ పటేల్, కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్, %ూ% అంబరీష్, అన్మోల్జీత్ సింగ్, ఖిలాన్ పటేల్, అమన్ చౌహాన్, ఉధవ్ మోహన్.

## మనమే కొట్టినాం..రష్మిక ట్వీట్



విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో – అన్ని ఈ టీ–÷–వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె–క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.

## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల




బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ–ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ – కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷–టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు



నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు– హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు– చెప్పింది.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

### విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా



విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు–డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609